క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

చౌడేపల్లె: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.60 లక్షలను మంగళవారం చెక్కుల రూపేణా పంపిణీ చేశారు. వివరాలు.. చారాల పంచాయతీ ఓదులపేటకు చెందిన ఏ.శివశంకర్‌రెడ్డి రూ.1.75 లక్షలు, చారాలకు చెందిన ఆర్.వెంకట శివశంకర్‌రెడ్డి రూ:85 వేలు మంజూరైంది. ఈ సొమ్ము తాలూకు చెక్కులను ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి బాధితులకు అందజేశారు. సమస్యపై తక్షణమే స్పందించి ఆదుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, నేతలు గిరిబాబు, రవి, వినోద్‌కుమార్‌రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఐగా ఫణికుమార్



ఫణికుమార్

సదుం: రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఫణికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చౌడేపల్లెలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతి పొంది బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఆర్‌ఐగా ఉన్న ప్రసాద్ ఆర్‌ఎస్‌డీటీగా ఉద్యోగోన్నతి పొందారు.

మొక్కలు నాటి సంరక్షణకు కృషి



మొక్కలు నాటుతున్న కళాశాల సిబ్బంది

సదుం: విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ప్రిన్సిపల్ వెంకటనాథరెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మేరా మట్టి–మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు జాతీయ భావాలు కలిగి, దేశ సౌభ్రాతృత్వానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ బాలాస్వామి, లెక్చరర్లు జగదీష్, చెన్నారెడ్డి, షానా, సునీత, శేఖర్, వెంకటనారాయణ, రాజీ, లక్ష్మీదేవి, భార్గవి పాల్గొన్నారు.

ఘన నివాళి



శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి నిర్వహిస్తున్న నేతలు గణేష్, త్యాగరాజు

పుంగనూరు: విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని బలిజ కులస్తులు నిర్వహించారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో ఆయన చిత్రపటం ఉంచి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు నానబాల గణేష్, పూల త్యాగరాజు, నానబాలమణి, జయరాం, కొండవీటి నటరాజ, రమేష్, రామకృష్ణ, కొండవీటి నరేంద్ర, రమణ, కుమార్, మోహన్‌కుమార్, మురళి, సుబ్రమణ్యం, మనోహర్, ముత్యాలు, సుబ్బరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణంపై అభ్యంతరం

పలమనేరు: పట్టణంలోని పాతపేట పోలీస్‌లేన్‌లో బడి, గుడికి ఆనుకుని జనావాసాల మధ్య ఓ ప్రైవేటు కంపెనీ సెల్ టవర్ నిర్మాణ పనులను అక్కడి స్థానికులు మంగళవారం అడ్డుకున్నారు. అనంతరం మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇంద్రాణి, గోపికి వినతి పత్రం ఇచ్చారు.

బోయకొండ గంగమ్మ సేవలో డీఆర్వో



బోయకొండ అమ్మవారిని దర్శించుకున్న డీఆర్వో రాజశేఖర్

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మను చిత్తూరు డీఆర్వో రాజశేఖర్ తన కుటుంబ సమేతంగా మంగళవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ చంద్రమౌళి స్వాగతం పలికారు. అమ్మవారికి డీఆర్వో దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలను అందజేశారు.

కమ్యూనిటీ ఆస్పత్రికి మహర్దశ

- వంద పడకలతో ఏరియా ఆస్పత్రిగా మార్పు
- రూ.33.50 కోట్లతో అభివృద్ధి పనులు
- నేడు మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



పుంగనూరులో మంత్రి ప్రారంభించనున్న ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్

పుంగనూరు: అభివృద్ధికి నోచని ప్రభుత్వాస్పత్రికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహర్దశ ప్రాప్తించింది. కొన్నేళ్లుగా 30 పడకల కమ్యూనిటీ ఆసుపత్రి ఎదుగూబొదుగూ లేదు. 2014లో 50 పడకల స్థాయికి పెంచినప్పటికీ వసతుల కల్పన, ఇతరత్రా అభివృద్ధి చేయడంపై పెద్దగా పెట్టించుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఆస్పత్రి రూపురేఖలు మారిపోయాయి. మహా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేర్చారు. కమ్యూనిటీ ఆస్పత్రిని వంద పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకోసం ప్రత్యేక జీవో విడుదల చేశారు. అలాగే ప్రస్తుతం భవనాలు, సిబ్బందికి, వసతులకు కల్పనకు రూ.33.50 కోట్లు మంత్రి పెద్దిరెడ్డి మంజూరు చేయించారు. అధునాతన వసతులతో ఏరియా ఆసుపత్రి నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం 10మంది వరకు వైద్యులు, దాదాపు 60 మంది వైద్యసిబ్బంది సేవలు అందిస్తున్నారు. మరికొందరు వైద్యులు, సిబ్బందినీ నియమించనున్నారు. ఇదలా ఉంచితే, కరోనా మహమ్మారి అతలాకుతలం చేస్తున్న రోజుల్లో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి తమ సొంత నిధులు రూ.3 కోట్లతో ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంటుతోపాటు వెంటిలేటర్లు, చిన్నపిల్లలకు ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేయడం విదితమే. బుధవారం ఉదయం 8 గంటలకు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఏరియా ఆస్పత్రిని ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఏర్పాట్ల పరిశీలన

ఏరియా ఆస్పత్రిని మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం ఇక్కడ చేసిన ఏర్పాట్లను కమిషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ఆసుపత్రి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్‌కుమార్ పర్యవేక్షించారు.

సదుంలో 50 పడకల ఆస్పత్రి..



సదుంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్..

సదుం: మండల కేంద్రంలో రూ.8కోట్లతో నిర్మించిన యాభై పడకల ఆసుపత్రి భవనాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ఏర్పాట్లను జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. హాస్పిటల్ ఈఈ నరసింహారెడ్డి, సీఐ కృష్ణారెడ్డి, ఏడీ నరేంద్ర, డీఈ చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్లలో మండల కాంప్లెక్, 'గురుకుల' భవనాలు..



పులిచెర్లలో నూతన మండల కాంప్లెక్స్ భవనాలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్లలో రూ.2.62కోట్లతో నిర్మించిన మండల కాంప్లెక్‌ను, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బాలికల గురుకుల పాఠశాల భవనాలను మంగళవారం జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బాని, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యదర్శి పి.పెద్దిరెడ్డి తదితరులు పరిశీలించారు. బుధవారం వీటిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఇక్కడ చేసిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణెమ్మ, ప్రిన్సిపల్ సునీత, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా సత్యగంగమ్మ







పలమనేరు: పాతపేటలో.., గంగవరం : మేలుమాయిలో.., పెద్దపంజాణి : అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ

పలమనేరు: స్థానిక పాతపేటలోని సత్యగంగమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

ధనలక్ష్మి అవతారంలో మలాలమ్మ



రొంపిచెర్లలో..



వి.కోటలో

గంగవరం: మండలంలో మేలుమాయి క్రాస్‌లోని శ్రీ మలాలమ్మ (చాముండేశ్వరీ దేవి) ఆలయంలో మంగళవారం అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులను కటాక్షించారు. సాయంత్రం కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు.

శ్రీ అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట దొరచెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం అమ్మవారిని పలురకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఉపాధ్యాయులు భార్గవి, ఉమాపతి, చాముండి, ధనంజయ, కల్పన, లక్ష్మీపతి, రూప, సతీష్(భవాని ట్రాన్స్‌పోర్ట్) తదితరులు ఉభయదారులుగా వ్యవహరించారు.

పార్వతీదేవిగా దుర్గామాత

వి.కోట: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం దుర్గామాత ఆలయంలో అమ్మవారు పార్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాయంత్రం అమ్మవారికి ఉయ్యాలసేవ నిర్వహించారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ కామాక్షిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజైన మంగళవారం పట్టణంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టలక్ష్మి అమ్మవారిని, శ్రీభోగనంజుండేశ్వరస్వామి ఆలయంలో పార్వతిదేవిని వివిధ పుష్పాలు అలకరించి మహాలక్ష్మిగా భక్తులను కటాక్షించారు. విరూపాక్షి మారెమ్మ ఆలయం, చాముండేశ్వరి ఆలయం, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు.

పెద్దమల్లెలలో..

రొంపిచెర్ల: మండలంలోని పెద్దమల్లెలలో చౌడేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారిని పూలమాలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. దాతలు ప్రేమానందం దంపతులు అమ్మవారికి రూ.10 వేల విలువ కలిగిన నగలను సమర్పించారు. అర్చకులు మహేష్‌శాస్త్రి పూజలు, అభిషేకాలు, పూజలు చేసి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.





పుంగనూరు : భోగనంజుడేశ్వరస్వామి, విరూపాక్షి మారెమ్మ ఆలయాల్లో..



రొంపిచెర్ల: పెద్దమల్లెల చౌడేశ్వరి అమ్మవారికి నగలు సమర్పిస్తున్న ప్రేమానందం దంపతులు

విద్య, వైద్యానికి పెద్దపీట

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు





వి.కోట: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, సదుం: కళ్లద్దాలు, కార్డుల పంపిణీ

వి.కోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేశారని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని యాలకల్లులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ రాజేష్‌నాయక్ నేతృత్వంలో వైద్యబృందం రోగులను పరీక్షించి మందులు అందజేసింది. తొలుత శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు.సర్పంచ్ రమీజాబీ, ఎంపీటీసీ కృష్ణప్ప, నాయకులు బషీర్, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కొత్తపల్లెలో 323 మందికి..

గంగవరం: కొత్తపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 323 మందికి స్థానిక వైద్యాధికారులతో పాటు స్పెషలిస్టులు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.11మందిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. జెడ్పీటీసీ పార్వతి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైద్యాధికారి నారాయణస్వామి, తహసీల్దార్ అమర్నాథ్, నాయకులు చంద్రప్ప, చిట్టి, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అమ్మరాజుపల్లెలో 226 మందికి..

పెద్దపంజాణి: అమ్మరాజుపల్లె ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 226 మందికి వైద్యాధికారులు మురళీకృష్ణ, కావ్యశ్రీ, సురేష్, కార్తీక్, మురళి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించారు. సర్పంచులు స్వర్ణలత, శారద, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటరత్నమ్మ, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పలువురు నాయకులు, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గం

పాళ్యెంపల్లెలో 255మందికి వైద్య పరీక్షలు

పుంగనూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం పాళ్యెంపల్లెలో డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యులు మౌనిష్, వసుధ, స్థానిక వైద్యులు సృజన, తేజశ్విని, కిరణ్మయి, సిబ్బంది మొత్తం 255 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

కాగతిలో 285 మందికి..

చౌడేపల్లె: మండలంలోని కాగతి సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ పూజతోపాటు మరో ముగ్గురు డాక్టర్లు 285 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో ఎంపిక చేసిన 53 మందికి కళ్లద్దాలను అందజేశారు. సర్పంచ్ షంషీర్‌బాషా, ఎంపీటీసీ అపర్ణ, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, పలువురు నేతలు పాల్గొన్నారు.

తమ్మినాయనిపల్లెలో 254 మందికి వైద్య పరీక్షలు

సోమల: తమ్మినాయనిపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు విజయలక్ష్మి, రాహుల్, శివప్రతాప్, అన్నపూర్ణ తమ సిబ్బందితో కలిసి 254 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఐదుగురిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ప్రారంభించారు. సర్పంచ్ సురేంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీలు సయ్యద్ బాషా, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వెంకటరమణ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం పాల్గొన్నారు.

రెడ్డివారిపల్లెలో 345 మందికి..

సదుం: రెడ్డివారిపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో సీహెచ్‌సీ మెడికలాఫీసర్ గిరీష నేతృత్వంలో వైద్యులు 345 మందికి వైద్య పరీక్షలు చేశారు. నలుగురు రోగులను నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. కళ్లద్దాలు, ఆయుష్మాన్‌భవ కార్డులను పంపిణీ చేశారు. డాక్టర్లు శ్రీనివాసులు, సుష్మ, చరణ్‌కుమార్, సుజిత, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు హనుమంతరెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఆనందరెడ్డి, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, పుత్రాజు, శివారెడ్డి పాల్గొన్నరు.

కుప్పం నియోజకవర్గం

జగనన్న సురక్ష ప్రజారోగ్యానికి రక్ష

కుప్పం: జగనన్న ఆరోగ్యసురక్ష ప్రజారోగ్యానికి రక్షణ ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. మంగళవారం బాలుర ఉన్నత పాఠశాలలో మొదటి వార్డు ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చయ్యే వైద్యపరీక్షలు ఇక్కడ శిబిరంలో ఉచితంగా చేస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్యులు పలువురినీ వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు.

కంచిబందార్లపల్లెలో 286మందికి వైద్య పరీక్షలు.

గుడుపల్లె: మండలంలోని కంచిబందార్లపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వంత్‌రెడ్డి, డిల్‌షిన్, అమరేంద్రబాబు వైద్యుల బృందంతో 286 మందికి వైద్య పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు చేసుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. అంగన్‌వాడి కార్యకర్తలు పౌష్టికాహారంపై స్టాల్స్‌తో అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకటేష్, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ రామక్రిష్ణ, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, ఈఓపిఆర్‌డి శంకర్, కార్యదర్శి చంద్రప్ప పాల్గొన్నారు.

మొరసనపల్లెలో 280 మందికి..

శాంతిపురం: మొరసనపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రాళ్లబూదుగూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు, పీఈఎస్ ఆస్పత్రి స్పెషలిస్టులు 280 మందిని పరీక్షించారు. ఉచితంగా మందులను అందజేశారు. వైస్ ఎంపీపీ పట్టాభి, ఎంపీటీసీ ఆర్ముగం, నాయకులు వరదరాజులు, జానకిరాం, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం పాల్గొన్నారు.







గంగవరం : కొత్తపల్లెలో..., సోమల: వైద్య పరీక్షలు చేసి మందుల కిట్ పంపిణీ చేస్తున్న డాక్టర్ విజయలక్ష్మి, గుడుపల్లె : కంచిబందార్లపల్లెలో..





పెద్దపంజాణి : రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి కావ్యశ్రీ, శిబిరానికి హాజరైన ప్రజలు

20న బోయకొండలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు అమ్మవారికి ఈనెల 20న శుక్రవారం ఉదయం 9 గంటలకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజరెడ్డి, ఈఓ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం పాలక మండలి సభ్యులు, పార్టీ నేతలతో కలిసి బోయకొండను చైర్మన్ సందర్శించి మాట్లాడారు. మంత్రి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం బోయకొండలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తారన్నారు.

పంటలపై ఏనుగుల దాడి



దెబ్బతిన్న వరి పంటలో బాధిత రైతులు

సోమల: మండలంలోని పేటూరు పంచాయతీ బోన మంద సమీపంలో మంగళవారం తెల్లవారుజామున పంటలపై ఏనుగుల గుంపు దాడి చేసి నష్టం కలిగించాయి. శ్రీనివాసులు, ధనంజయకు చెందిన వరి, చలపతికి చెందిన మామిడి చెట్లు, బాలాజీకి చెందిన టమాట, నరేష్‌కు చెందిన అరటి, వరి, భాస్కర్ వరి పంటలను అవి నాశనం చేశాయి. అధికారులు ఏనుగుల దాడుల నుంచి పంటలను కాపాడాలని బాధిత రైతులు కోరుతున్నారు.